గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .ఎ. శంకర్ నారాయణ

కుటుంబ న్యాయస్థాన అప్పీల్ నెం. 155/ 2015

**తీర్పు:** ( గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర్ నారాయణ వెలువరించబడినది)

కుటుంబ న్యాయస్థానము నాలుగవ అదనపు జిల్లా జడ్జి, విజయవాడ (సంక్షిప్తముగా "దిగువ కోర్టు )లోని ఓ.పి.నెం.233/2014 లోని పిటిషనర్ ప్రస్తుత అప్పీలుదారు.

అప్పీలుదారు (పిటిషనర్-భర్త) చేసిన విజ్ఞప్తిని, అనగా, తనకు ప్రస్తుత ప్రతివాదికి(ప్రతివాది-భార్య) జరిగిన వివాహాన్ని రద్దు చేసి అక్రమము, క్రూరత్వము కారణముగా హిందూ వివాహ చట్టము,1955 (సంక్షిప్తముగా "చట్టము") లోని సెక్షన్ 13(1)(ia) ప్రకారము విడాకులు మంజూరు చేయాల్సిందన్న అభ్యర్థనను తిరస్కరిస్తూ తాను దాఖలు చేసిన ఓ.పి.ని కొట్టివేస్తూ దిగువ కోర్టు తేదీ.21-01-2015 న వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రస్తుత "ఫ్యామిలీ కోర్టు అప్పీలు" దాఖలు చేయడమైనది. అప్పీలుదారు దాఖలు చేసిన అప్పీలు గ్రౌండ్స్ లో వివరించిన విషయాలు అప్పీలుదారు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియాలోని సాండిగోలో నివాసముంటున్నాడు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని క్వాల్కమ్ లో ఎలక్ట్రానిక్స్ విభాగములో సీనియర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న విషయాన్ని దిగువ కోర్టు, ఏదో రకముగా, పరిగణలోకి తీసుకోకపోవడంతో పొరపాటు జరిగిందని, వ్యాజ్యం తేదీ.06-01-2015 నుంచి తేదీ.12-04-2015 కు పార్టీల మధ్య సయోధ్య విషయాలను వివరించదానికి పార్టీల హాజరీ కోసము వాయిదా వేశారు. అయితే వాయిదా తేదీ, వాస్తవ వాయిదా తేదీ అయిన తేదీ.12-04-2015 నుంచి 21-01-2015కు మార్చబడిందని, అ సమాచారము తనకు అందలేరు. పైగా ఆ రోజు ప్రతివాది హాజరు కాకపోవడానికి దిగువ కోర్టు తన గైహాజరీని నమోదు చేస్తూ తాను ముందు నుంచి వాయిదా తేదీలలో గైహాజరు అవుతున్నట్లుగా నమోదు చేసింది. ఇంకా అప్పీలుదారు అప్పీలు గ్రౌండ్స్ లో నివేదించిన వివరాల ప్రకారము ప్రతివాది ఓ.పి. లో తనపై

వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ ఎలాంటి కౌంటర్ దాఖలు చేయలేదని మరియు కౌంటర్ దాఖలు చేయవలసిందిగా ప్రతివాదిని కోర్ట్ ఆదేశించి ఉండాల్సిందని మరియు ఇరుపక్షాలు సయోధ్య నిమిత్తము ప్రత్యేకముగా కేసు లిస్టింగ్ అయిన తేదీన కూడా హాజరు కాకపోవడంతో దిగువ కోర్టు ఇరుపక్షాలు హాజరు కాలేదన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పిటిషన్ కొట్టివేసి ఉండాల్సింది కాదు. అందువల్ల సవాలు చేసిన ఉత్తర్వులు రద్దు చేయాలని అభ్యర్ధన.

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.వి. ఎస్.ఆర్.ఆంజనేయులు మరియు ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ వెంకటేశ్వర రావు ఉప్పల తమ వాదనలను వినిపించారు.

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ, యోగ్యతతో సంబంధం లేకుండా అప్పీలుదారు మరియు ప్రతివాది ప్రస్తుతము యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో నివాసముంటున్నారని, అందువల్ల కేసు విచారణ తేదీన ఇరుపక్షాలు గైహాజరు అయినందువల్ల, దిగువ కోర్టు పిటిషన్ ను కొట్టివేయడము సరికాదు. విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ, అప్పీలుదారు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో నివసిస్తున్నప్పటికీ, హాజరీ కోసము తదుపరి విచారణ తేదీ గనక తెలిపినట్లైతే, అతను దిగువ కోర్టులో హాజరయ్యేందుకు ఎలాంటి అభ్యంతరము లేదని, అందువల్ల సవాలు చేసిన ఉత్తర్వులు కొట్టివేయవలసిందిగా అభ్యర్ధించారు.

6. దీనికి ప్రతివాది తరపు నుండి ఎలాంటి అభ్యంతరం వ్యక్తము కాలేదు.మేము సవాలుచేయబడిన ఉత్తర్వులు మరియు రికార్డులో ఉంచిన వివరాలను పరిశీలించడమైనది.ఓ.పి. ప్రతి లోని వివరాల ప్రకారము, ప్రతివాది పైన చూపిన ఆరోపణలు కొన్ని అప్పీలుదారు దృష్టిలో క్రూరత్వానికి సంబంధించినవి మరియు వాటి ఆధారముగా వివాహము రద్దు చేయాల్సిందిగా అభ్యర్ధించడం జరిగింది.అప్పీలు గ్రౌండ్స్ లోని గ్రౌండ్ నెంబరు 5 లో పేర్కొన్న విధముగా, వాస్తవ వాయిదా తేదీ అయిన 12-04-2015 ను దిగువ కోర్ట్ లిస్టింగ్ చేస్తూ తేదీ.21-01-2015 గా మార్చిందన్న కారణంతో సంబంధము లేకుండా దిగువ కోర్టు ఉత్తర్వులు కొట్టి వేయడానికి అర్హమైనవిగా మేము

అభిప్రాయపడుతున్నాము. ఎందుకంటే ప్రతివాది కూడా విచారణ తేదీన హాజరు కాకపోవడము మరియు ప్రతివాది ఏమైనా అసౌకర్యానికి గురైందా అన్న దానికి ఎలాంటి కారణము లేక పోవడంతో, ఈ నేపధ్యములో ఇరుపక్షాలను దిగువ కోర్టు ముందు హాజరు కావాల్సిందిగా ఆదేశిస్తూ దిగువ కోర్టు ఉత్తర్వులు రద్దు పరచాలని మేము భావిస్తున్నాము.

7. ఆ ప్రకారంగా, ప్రస్తుత ఫ్యామిలీ కోర్టు అప్పీలు అనుమతిస్తున్నాము. దిగువ కోర్టులోని ఓ.పి నెం.233/2014, తేదీ.21-01-2015లో వెలువరించిన ఉత్తర్వులను రద్దు పరచడమైనది. ఫలితముగా దిగువ కోర్టులోని ఓ.పి. నెంబరు.233/2014ను పునరుద్దరించాల్సిందిగా ఆదేశించడమైనది. ఇందులోని అప్పీలుదారు (పిటిషన్-భర్త) మరియు ప్రతివాది (ప్రతివాది-భార్య) దిగువ కోర్టు లో 2015, అక్టోబర్ 6 న హాజరు కావాలి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

8. దాని కొనసాగింపుగా, ఈ అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించడమైనది.

_ _ _ _ _ _ _ _ _ _ _ _

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి

తేదీ: 27.08.2015